విశాలాంధ్ర కృష్ణా జిల్లా

సీపీఐ బస్సు యాత్రకు ఘనస్వాగతం

చల్లపల్లిలో..

విజయవాడ దాసరి భవన్ వద్ద

విశాలాంధ్ర-చల్లపల్లి: రాష్ట్రాన్ని రక్షించండి-దేశాన్ని కాపాడండి అనే నినాదంతో సీపీఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బస్సు యాత్ర శుక్రవారం చల్లపల్లికి చేరుకుంది. మండలంలోని మాజేరు గ్రామం వద్ద సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి అద్దాడ ప్రసాద్ బాబు ఆధ్వర్యంలో పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై బస్సు యాత్రకు సారధ్యం వహిస్తున్న సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కే రామకృష్ణ, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు అక్కినేని వనజకు ఘన స్వాగతం పలికారు.

పార్టీ సీనియర్ నాయకులు, మాజేరు పీఏసీఎస్ మాజీ అధ్యక్షులు తలుపుల సుబ్బారావు రామకృష్ణకు పూలమాలలు వేసి బస్సు యాత్రను మండలంలోకి ఆహ్వానించారు. మాజేరు నుంచి చల్లపల్లి వరకు మోటార్ సైకిల్ ర్యాలీతో పార్టీ కార్యకర్తలు స్వాగత ఏర్పాట్లు చేశారు. మాజేరు, లంకపల్లి, లక్ష్మీపురం మీదుగా చల్లపల్లి చేరిన యాత్రను గ్రామ గ్రామాన ప్రజలు, పార్టీ శ్రేణులు నీరాజనం పలికారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు హనుమానుల సురేంద్రనాథ్ బెనర్జీ, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి గుత్తికొండ రామారావు, ఆంధ్రప్రదేశ్ మహిళా సమైక్య జిల్లా కార్యదర్శి మల్లుపెద్ది రత్నకుమారి, సిపిఐ నాయకులు మల్లుపెద్ది బోసు, అట్లూరి వెంకటేశ్వరరావు, రావి ప్రభు ప్రసాద్, డొక్కు శ్రీనివాసరావు, లంకా నాగమల్లి, కొల్లూరు శ్రీధర్, సిద్ధ బత్తుల వాసు, మల్లు పెద్ది జగన్మోహన్రావు, కోదాటి నాగయ్య, పాలడుగు రత్నబాబు, చంద్ర రవికుమార్, కంచర్ల ప్రభు కుమారి తదితరులు పాల్గొన్నారు.

గన్నవరం: సీపీఐ చేపట్టిన బస్సు యాత్ర విశాఖపట్నంలో మొదలై, ఎన్టీఆర్ జిల్లాలో ముగించుకుని, శుక్రవారం కృష్ణాజిల్లా గన్నవరంలో అడుగుపెట్టింది. బస్సు యాత్రకు గన్నవరం సీపీఐ కార్యదర్శి పెద్దు వాసుదేవరావు ఆధ్వర్యంలో 40మందితో కలిసి తాడిగడప దగ్గరర స్వాగతం పలికేందుకు వెళ్లారు.

విజయవాడ: 'దేశాన్ని కాపాడుకుందాం- రాష్ట్రాన్ని రక్షించుకుందాం' అనే లక్ష్యంతో సీపీఐ రాష్ట్ర సమితి చేట్టిన బస్సు యాత్ర కృష్ణాజిల్లాలో నూతనోత్తేజంతో సాగింది. శుక్రవారం ఉదయం విజయవాడలోని దాసరి భవన్ నుంచి సీపీఐ విజయవాడ నగర కార్యదర్శి ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్య మండలి ప్రచార జాతా బృందాన్ని సత్కరించారు. పార్టీ నగర శ్రేణులు ఎన్టీఆర్ జిల్లా నుంచి కృష్ణాజిల్లాలోకి కొనసాగింపుగా పంపుతూ ఘనంగా వీడ్కోలు పలికారు. తాడిపడప సెంటర్ వద్ద కృష్ణాజిల్లా సీపీఐ నాయకులు పూలవర్షం కురింపిచ అపూర్వ స్వాగతం పలికారు. మచిలీపట్నం నగరానికి చేరుకోగానే స్థానిక పట్టణ నాయకులు డీజేతో స్వాగతం పలికారు. అక్కడ నుంచి ప్రదర్శనగా ఎన్ కన్వెన్షన్సెంటర్ వరకు ప్రదర్శనగా వెళ్లారు. అక్కడ ముందుగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

పెనమలూరులో...

అనంతరం రాజ్యంగ హక్కులు పరిరక్షణ అనే అంశంపై అక్కినేని వనజ అధ్యక్షత రౌండ్టేబుల్ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో చేనత సంఘం జిల్లా నాయకులు కోదటి నారాయణరావు, సీపీఐ నగర కార్యదర్శి లింగం పిలిఫ్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు మేరుగు విజయ్కుమార్, తెలుగుదేశం పార్టీ నాయకులు జి.గోపీచంద్, కాంగ్రెస్ పార్టీ నాయకులు అబ్దుల్ మతిన్, ఫణికుమార్, స్థానిక నాయకులు యర్రంశెట్టి ఈశ్వరరావు, కరపాటి సత్యనారాయణ, కె.గగన్, జన్ను నెలబాలుడు, మొదుమూడి నాగరాజు, ఓడుగు చైతన్య, ఓడుగు రత్నకుమార్, యోహాన్, ఏడుకొండలు, మొదుమూడి రామారావు పాల్గొన్నారు. అనంతరం మచిలీపట్నం నుంచి కొత్తమాజేరు మీదుగా చల్లపల్లిలోని చంద్ర రాజేశ్వరరావు వికాస కేంద్రానికి చేరుకుంది. దారి పొడవునా సీపీఐ నాయకులు, కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు.

పెనమలూరు: కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు నియంతల పాలనలో ఉన్నాయని దేశ ప్రజలను బానిసబ్రతుకులు చేసి దేశ సంపదను దుర్మార్గుల చేతికందిస్తున్నాయని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ అన్నారు. సీపీఐ ఆధ్వర్యంలో ఈ నెల 17న విశాఖ ఉక్కు కర్మాగారం నుండి భారీ బహిరంగ సభతో ప్రారంభించిన సీపీఐ ప్రచార జాత బస్సు యాత్ర శుక్రవారం కృష్ణాజిల్లాలోకి ప్రవేశించింది. జిల్లాసరిహద్దుల్లోకి చేరుకున్న బస్సుయాత్రకు కార్మికులు, కర్షకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా భారీ ర్యాలీగా తాడిగడప సెంటరుకు చేరుకున్న కార్యకర్తలు రాష్ట్ర నాయకులకు పూలమాలలు వేసి స్వాగతించారు. సీపీఐ కృష్ణాజిల్లా ఇన్చార్జ్ కార్యదర్శి తాతయ్య, మండల కార్యదర్శి మున్నంగి నరసింహారావు, జిల్లా నేతలు, రాష్ట్ర నాయకులు పలువురు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆటో వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఘన స్వాగతం

కార్మికులకు మెండుగా, కర్షకులకు అండగా ఈ సీపీఐ నిలబడుతుందని అధికారంతో సంబంధం లేకుండా కార్మికుల, కర్షకుల శ్రేయస్సుకు పనిచేసేది సీపీఐ, ఏఐటీయూసీ అని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ అన్నారు. జిల్లాలోకి ప్రవేశిస్తున్న బస్సు యాత్రకు తాడిగడప డా బిఆర్ అంబేద్కర్ ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు, ఆటో కార్మికులు, డ్రైవర్లు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆటో స్టాండ్కు పూలమార్గం పరచిన ఆటో కార్మికులు కె రామకృష్ణను పూలదండలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో అక్కినేని వనజ, తాతయ్య, నియోజకవర్గ కార్యదర్శి మున్నంగి నరసింహారావు, యూనియన్ నాయకులు జోజిబాబు, మహేష్, రవిచంద్ర పెద్ద సంఖ్యలో కార్యకర్తలు, ఆటో యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

వ్యవహారిక భాషకు పెద్దపీట వేసిన గిడుగు

విశాలాంధ్ర-గుడివాడ: వ్యవహారిక భాషకు గిడుగు రామమూర్తి చేసిన కృషి మరువలేదనిదని జిల్లా పశువైద్య శాఖాధికారి డాక్టర్ ఎం.ఎస్.ఎ దివాకర్ అన్నారు. శుక్రవారం స్థానిక గులాబ్చంద్ ప్రథమశ్రేణి గంర్థాలయంలో తెలుగు భాషా వికాస సమితి సమన్వయకర్త డీఆర్బీ ప్రసాద్ అధ్వర్యంలో గిడుగు జయంతి వారోత్సవాల్లో భాగంగా భాషాదినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రముఖ రచయిత్రి యలమర్తి అనురాధకు 2023 గిడుగు సాహితీ పురస్కారాని అందజేశారు. తెలుగు భాషా వికాస సమితి సభ్యులు మోకా మాధవరావు, గాదే మోహనబాబు, కొత్త మురళీకృష్ణ, బొగ్గవరపు తిరపతయ్య, చింతలూరి సత్యనారాయణ, నరహరశెట్టి ప్రసాద్, గుళ్ళపల్లి కిరణ్బాబు, కె.సుమలత పాల్గొన్నారు.

నాని అవాకులు చవాకులు పేలుతున్నారు: వెనిగండ్ల

విశాలాంధ్ర-గుడివాడ: ఎమ్మెల్యే నాని మత్తులో అవాకులు చవాకులు పేలుతున్నారని టీడీపీ నేత వెనిగండ్ల రాము ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం ఏలూరురోడ్డులోని వెనిగండ్ల రాము వ్యక్తిగత కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. ఆగస్ట్లో కూడా కరెంట్ కోతలు ఉన్నా, వాటిని పరిష్కరిచడం మాత్రం చేతకావడం లేదని ఆరోపించారు. వర్షాలతో నష్టపోయిన రైతులు కష్టాలు పట్టించుకోవడం లేదనీ, ఎమ్మెల్యే పదవికి ఉన్న విలువను మంటగలుపుతున్నారని ధ్వజమెత్తారు. షేక్ ఇబ్రహీం, గుడివాడ జోన్సు, సిరిపురపు తులసిరాణి, ఏసుపాదం, గద్దం ప్రకాష్దాసు తదితరులు పాల్గొన్నారు.

మొవ్వలో కొనసాగుతున్న ఓటరు జాబితా పరిశీలన

విశాలాంధ్ర-కూచిపూడి: ఓటర్ల జాబితాలో ఏ విధమైన అవకతవకలు జరగకుండా జాగ్రత్తగా తనిఖీలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేయడంతో గ్రామాల్లో పోలింగ్ కేంద్ర అధికారులు పరిశీలన కొనసాగిం చారు. దీనిలో భాగంగానే మొవ్వ మండలంలోని పెడసనగల్లు, అయ్యంకి గ్రామాల్లో శుక్రవారం ఓటరు లిస్టులో వెరిఫికేషన్ నిర్వహించారు. బీఎల్వోలతోపాటు టీడీపీ నాయకులు కూడా పర్యవేక్షించారు.

జడ్పీ రోడ్డుకు మరమ్మతులు చేయండి

విశాలాంధ్ర-పెదపారుపూడి: మండలంలోని భూషణగూళ్ల ఆర్&బీ రోడ్డు నుంచి గ్రామ సచి వాలయం మీదగా దళితవాడ లకు వెళ్లే జిల్లా పరిషత్ రోడ్డు శిధి లమై గుంతలపడింది. అం దులో వర్షపు నీరు నిలిచి రాకపో కలకు ఇబ్బందికరంగా ఉందని, కనీసం గుంతలను పుడ్చాలని భూషణగూళ్ల గ్రామ స్తులు అధికారులకు మొరపెట్టుకున్నారు. ఈ విషయమై విశాలాంధ్ర సంబంధిత ఏఈ మనో హర్ను ఫోన్లో వివరణ కోరగా గుడివాడ మానికొండ ఆర్&బీ రోడ్డు నుంచి 2.40 కిలోమీటర్లు దూరం రూ.80 లక్షల నాబార్డ్ నిధులతో రోడ్డు నిర్మాణానికి ప్రభుత్వ అను మతి లభించిందని, టెండరు కూడా పిలిచినట్లు ఏఈ శుక్రవారం వివరించారు.

పార్టీ బలోపేతానికి కృషి

విశాలాంధ్ర-పెదపారుపూడి: తెలుగుదేశం పార్టీ మండల యువత అధ్యక్షులు కూచిపూడి నాగా ఆదిత్య ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్రలో ఇటీవల కలుసుకున్నారు. మూడు కిలోమీటర్లు లోకేష్తో పాటు నడిచినట్లు ఆదిత్య వివరించారు. పామర్రు నియోజకవర్గంలో పార్టీని బలోపేతం చేయడానికి తన శక్తికి మించి కృషి చేస్తానని ఆయన తెలిపారు.

సీపీఐ బస్సు యాత్రకు ఘనస్వాగతం

విశాలాంధ్ర-గూడూరు: పెడన నియోజకవర్గం గూడూరు మండలంలోని అగ్రిగోల్డ్ కస్టమర్స్&ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కృష్ణాజిల్లా అధ్యక్షుడు కే గగన్ ఆధ్వర్యంలో బస్సు యాత్రకు ఘన స్వాగతం పలికారు. రాష్ట్రాన్ని రక్షించండి-దేశాన్ని కాపాడండి నినాదంతో సీపీఐ రాష్ట్ర సమితి ఈనెల 17వ తేదీ నుంచి సెప్టెంబర్ 8 వరకు జరుగుతుంది. దీన్లో భాగంగా మండల కేంద్రమైన గూడూరులో ర్యాలీతో ఘన స్వాగతం పలికారు. సీపీఐ సీనియర్ నాయకులు మోదమూడి రామారావు, ఎం. నెలబాలుడు, టీ ఏడుకొండలు, వీ రవీంద్రబాబు, కే వాసు, వీ శ్రీనివాసరావు, ఎం యోహాన్, ఎం. వసంతరావు, జీ కుటుంబరావు, సీహెచ్ సబ్స్టిన్ తదితరులు పాల్గొన్నారు.

చల్లపల్లి బహిరంగ సభకు సీపీఐ నేతలు

విశాలాంధ్ర-కూచిపూడి: సీపీఐ ప్రచార జాత-బస్సు యాత్ర కృష్ణాజిల్లాలో ప్రవేశించి మచిలీపట్నం మీదుగా చల్లపల్లి చేరుకున్న సందర్భంగా అవనిగడ్డ నియోజకవర్గంలోని చల్లపల్లిలో శుక్రవారం నిర్వహించిన భారీ బహిరంగ సభకు పామర్రు నియోజకవర్గ సీపీఐ సమితి ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలి వెళ్లారు. పామర్రు నియోజకవర్గ కార్యదర్శి చెరుకు శ్రీనివాసరావు పర్యవేక్షణ కూచిపూడి, భట్లపెనుమర్రు, మంత్రి పాలెం, కాజ, కోసూరు, పెదము త్తేవి, గ్రామాలలోని నాయకులు, సభ్యులు, సానుభూతిపరులు తరలి వెళ్లారు. శ్రీనివాసరావుతో పాటు నియోజకవర్గ సహాయ కార్యదర్శి చందోలు నాగేశ్వరరావు, నియోజకవర్గ ఆహ్వాన కమిటీ సభ్యులు కోదాటినారాయణరావు, గ్రామ శాఖ కార్యదర్శులు కొండా నాగేశ్వరరావు (కూచిపూడి), బోరుకాటినరసింహారాజు (కోసూరు), నందంవెంకటేశ్వరరావు(కాజ), కుంపటి నాగమల్లేశ్వరరావు (మంత్రి పాలెం), జువ్వనపూడి రవి (భట్ల పెనుమర్రు)లతోపాటు సభ్యులు లింగమనేని వెంకటేశ్వరరావు, మొవ్వచంటి, దగాని బుజ్జి, బల్ల సుబ్బారావు, మేర్రాజు, సానుభూతిపరులు దగాని సంజీవరావు తదితరులు అధిక సంఖ్యలో తరలి వెళ్లారు.

పాడిరైతుల అభ్యున్నతే కృష్ణామిల్క్ ధ్యేయం

విశాలాంధ్ర-బంటుమిల్లి: పాడిరైతుల అభ్యున్నతికోసం కృష్ణామిల్క్ యూనియన్ అహర్నిశలు శ్రమిస్తుందని కృష్ణామిల్క్ యూనియన్ అధ్యక్షులు చలసాని ఆంజనేయులు అన్నారు. మండలంలోని సాతులూరు, మణిమేశ్వరం పాల ఉత్పత్తి దారుల సంఘాల పాడిరైతులకు శుక్రవారం కృష్ణామిల్క్ యూనియన్ అధ్యక్షులు చలసాని ఆంజనేయులు బోనాస్ నగదును పంపిణీ చేశారు ,గుడ్లవల్లేరు పాలశీతలీకరణ కేంద్రం పరిధిలో ఉన్న సాతులూరు పాలఉత్పత్తిదారుల పరస్పర సహాయక సహకార సంఘంలోని 120 మంది పాలఉత్పత్తిదారులకు 1,09,800 /- రూపాయల బొనస్ నగదు, మణిమేశ్వరం మహిళా పాలఉత్పత్తిదారుల పరస్పర సహాయక సహకార సంఘం లోని 138 మంది పాలఉత్పత్తిదారులకు 1,17,480/- రూపాయల బోనస్ నగదును యూనియన్ అధ్యక్షులు చలసాని ఆంజనేయులు చేతుల మీదుగా అందజేస్తు వారిని ధుశ్శలువలతో సత్కరించరు .ఈ సందర్భంగ ఆంజనేయులు మాట్లడుతూ పాలఉత్పత్తిదారులకు యూనియన్ అందించే ధర వ్యత్యాసాన్ని ,కళ్యాణమస్తు ,క్షీరబంధు, ప్రతిభ, ఆక్సిడెంట్ కెర్ ట్రస్ట్ పథకాల గురించి మరియు పాడి పశువులకు అందించే పశు బీమా, డి వార్మింగ్, పశు దాణా ,కాల్షియం ,మినరల్ మిక్సర్ వాడటం వలన కలిగే ప్రయోజనాలను పాడిరైతులకు వివరించారు. యూనియన్ వారు అందించే సెమెన్ ధ్వారా పుట్టిన దూడలు మాత్రమే భవిష్యత్తులో ఎక్కువ పాలాచారా గలిగిన పశువులుగా రైతులకు అధిక లాభాలు ఆర్జించగలవాని తెలిపారు .పాడిరైతుల అభ్యున్నతికోసం యూనియన్ అందజేసే పథకాలను పాలఉత్పత్తిదారులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు .ఈ కార్యక్రమంలో గుడ్లవల్లేరు పాలశీతలీకరణ కేంద్రం మేనేజర్ తోట సత్యనారాయణ ,సాతులూరు సంఘాధ్యక్షులు గంగుల మహాలక్ష్మయ్య , మణిమేశ్వరం సంఘాధ్యక్షురాలు తంగెళ్లమూడి కుసుమ కుమారి ,తంగెళ్లమూడి వీర వెంకటేశ్వరరావు ,సూపర్వైజర్ చొప్పకట్ల వర ప్రసాద్ ,వేతన కార్యదర్శిలు కొక్కిలిగడ్డ శివ బ్రహ్మం ,రాధాకృష్ణమూర్తి ,పాలఉత్పత్తిదారులు పాల్గోన్నారు.

వైద్య విద్యతో వైసీపీ వ్యాపారం

విశాలాంధ్ర-మచిలీపట్నం: వైద్య విద్యా వ్యాపారానికి ద్వారాలు తెరుస్తూ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన 107, 108 జీ వో లను నిరసిస్తూ వాటిని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా చౌక్ నందు ధర్నా నిర్వహించారు. తొలుత స్థానిక భాస్కరపురంలో నిర్మాణంలో ఉన్న వైద్య కళాశాల పనులను పరిశీలించి, ధర్నా చేయడం కోసం వెళ్లగా పోలీసులు అనుమతి నిరాకరించడం వల్ల ధర్నా చౌక్ వద్ద ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కోశాధికారి మందగళ్ళ సాయికుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మెడికల్ సీట్ల భర్తీలో విద్యా వ్యాపారానికి తెరలేపి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేస్తోందని విమర్శించారు. నాడు జగన్మోహన్ రెడ్డి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు తనవాళ్లని చెప్పుకుని, వాళ్ల ఓట్లతో అధికారంలోకి వచ్చి నేడు ఆ వర్గాల వారికి ద్రోహం చేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన 107,108 జీఓల ద్వారా ఈ విషయం తేటతెల్లమవుతుందన్నారు. మూడు కేటగిరిలుగా సీట్లను భర్తీ చేసి వాటిలో 50 శాతం సీట్లను సెల్ఫ్ ఫైనాన్స్, ఎస్ఆర్ కేటగిరీలకు కేటాయించడం వల్ల ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, విద్యార్థులకు అన్యాయం జరుగుతుందని వాపోయారు. 25 శాతం మాత్రమే రిజర్వేషన్ సీట్లను కేటాయించడం సరి కాదన్నారు. మచిలీపట్నంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న ప్రభుత్వ మెడికల్ కళాశాలలో బి కేటగిరి 402, సీ కేటగిరి 160 సీట్లు కల్పిస్తున్నారు కానీ ఎస్సీ, ఎస్టీ మైనారిటీ విద్యార్థులకు 443 మార్కులు సాధించిన అవకాశం కల్పించడం లేదన్నారు. సీఎం రాష్ట్రంలో విద్యలో విప్లవాత్మకమైన మార్పులు చేస్తున్నామని పదేపదే చెబుతున్నారని, విప్లవాత్మక మార్పులు అంటే బలహీన వర్గాల ప్రజలకు ఉన్నత విద్య దూరం చేయడమేనా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో డబ్బు ఉన్నవాడికి లేని వాడికి మధ్య పోటీ జరుగుతుందని సీఎం జగన్ పదేపదే చెప్తున్నారని మెడికల్ సీట్ల కేటాయింపుతో ముఖ్యమంత్రి పేదల పక్షపాతి కాదు కార్పొరేట్ల పక్షపాతి అని ప్రజలకు అర్థమైందన్నారు. వెంటనే ఇచ్చిన ఉత్తర్వులను వెనక్కి తీసుకుని పేద విద్యార్థులకు వైద్య విద్య చేరువయ్యే విధంగా కృషి చేయాలని, లేని పక్షంలో ఉద్యమాన్ని చేపదతామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఏఐఎస్ఎఫ్ నాయకులు సుధీర్, అయ్యప్ప, జగదీష్, ఆర్.సాయి రంజిత్, కే. సాయి తదితరులు పాల్గొన్నారు.

27న కవిమిత్రుల సంగమం-కవి సమ్మేళనం

విశాలాంధ్ర-గుంటూరు : నవ్యాంధ్ర రచయితల సంఘం గుంటూరు జిల్లా శాఖ, బాపు-రమణ-బాలు కళాపీఠం సంయుక్త ఆధ్వర్యంలో 'కవిమిత్రుల సంగమం-కవి సమ్మేళనం' కార్యక్రమం ఈ నెల 27న ఉదయం 10 గంటలకు స్థానిక బ్రాడీపేటలోని ఎస్హెచ్ఓ సమావేశ మందిరంలో జరుగు తుందని సయ్యద్ జానీ బాషా, బండికల్లు జమదగ్ని ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమంలో ఎమ్ఆర్వీ సత్యనారాయణమూర్తి రచన 'మా పెనుగొండ కథలు' పుస్తకాన్ని సుప్రసిద్ధ కథా రచయిత పెనుమాక నాగేశ్వరరావు సమీక్షిస్తా రని, ప్రొఫెసర్ సీహెచ్ సుశీలమ్మ సభాధ్యక్షత వహించే ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రామరాజు ఫౌండేషన్ ఛైర్మన్ డాక్టర్ రామరాజు శ్రీనివాసరావు, ప్రత్యేక అతిథిగా బుద్ధభూమి వర్కింగ్ ఎడిటర్ గోలి సీతారామయ్య హాజరవుతారన్నారు. బి.జనార్ధనరెడ్డి నిర్వహణలో తెలుగుభాష, 77 ఏళ్ళ స్వాతంత్ర్యం అనే అంశాలపై కవి సమ్మేళనం జరుగుతుందని, ఈ రెండు అంశాలపై కవులు తమ కవితల్ని చదవవచ్చని అన్నారు.

చిర్రావూరులో అగ్ని ప్రమాదం

విశాలాంధ్ర-తాడేపల్లి: ఎంటిఎంసి పరిధిలోని చిర్రావూరులో శుక్రవారం తెల్లవారుజామున అగ్ని ప్రమాదం జరిగింది. దోమ తెరకు మంటలు అంటుకుని ఒక గేద మృతి చెందగా, పశువుల పాక పూర్తిగా దగ్ధమైంది. ఈ ప్రమాదంలో 3 గేదేలకు తీవ్ర గాయాలు కాగా 2 లక్షల ఆస్తి నష్టం వాటిల్లిందని బాధిత పాడి రైతు తంబీ వారి కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. ప్రమాదం గురించి తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆదేశంతో చిర్రావూరు తెలుగుదేశం పార్టీ గ్రామ అధ్యక్షులు వీరిశెట్టి శ్రీనివాసరావు బాధితులకు రూ.10 వేలు ఆర్థిక సహాయం అందచేశారు.

27న తెనాలి గౌతమ్ గ్రాండ్లో ఫ్యాషన్ షో

విశాలాంధ్ర-తెనాలి : ఈ నెల 27వ తేదీ సాయంత్రం 5.00 గంటలకు గుమ్మడి ఈవెంట్ ఆధ్వర్యంలో గౌతమ్గ్రాండ్లో జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. చీఫ్గెస్ట్గా పల్సర్బైక్ జాక్సి మిసెస్ ఇండియా ఆంధ్రప్రదేశ్ తులసి పాల్గొంటారని నిర్వాహకులు తెలిపారు. ఈ ఫ్యాషన్ షోలో మూడు కాటగిరీలు ఉంటాయని అందరూ పాల్గొని జయప్రదం చేయవల్సిందిగా నిర్వాహకులు కోరారు.

రాబోయే రోజుల్లో సాగునీటి సంక్షోభం: బుద్ధ ప్రసాద్

విశాలాంధ్ర-అవనిగడ్డ: రానున్న రోజుల్లో కృష్ణాడెల్టాకు తీవ్ర సాగునీటి సంక్షోభం తలెత్తే పరిస్థితులు కనిపిస్తున్నాయని, రైతులు సంఘటితంగా పోరాటం చేయకుంటే కృష్ణాడెల్టా మనుగడ ప్రశ్నర్ధంగా మారే పరిస్థితి ఏర్పడుతుందని మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ అన్నారు. దివిసిమ రైతు పోరుబాట కార్యక్రమంలో భాగంగా పులిగడ్డ అక్విడక్ట్ వద్ద శుక్రవారం నిర్వహించిన సామూహిక సత్యాగ్రహ కార్యక్రమంలో బుద్ధప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వ ముందు చూపులేని విధానాల కారణంగా కృష్ణాడెల్టా మళ్లీ సంక్షోభంలో పడే పరిస్థితి ఏర్పడిందని, 2002-03 సంవత్సరాలలో మాదిరి పరిస్థితులు కనిపిస్తున్నాయని, ప్రాజెక్టులు అన్నీ నీరు లేక వెలవెల బోతున్నాయని, ఈ పరిస్థితులలో రైతులు సంఘటితం కావాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని బుద్ధప్రసాద్ అన్నారు. రైతుల ప్రయోజనాలే తనకు ముఖ్యమని, నేటి సంక్షోభ సమయంలో పట్టిసీమ ద్వారా గోదావరి జలాలను పూర్తిస్థాయిలో ప్రకాశం బ్యారేజీకి మళ్లించి ఉంటే డెల్టాలో నేడు ఈ పరిస్థితి ఉత్పన్నం అయ్యేది కాదని, ప్రభుత్వం తీరు చూస్తుంటే మళ్ళీ డెల్టా పరిరక్షణ కోసం మరో ఉద్యమం చేయక తప్పదు అనిపిస్తుందని బుద్ధప్రసాద్ అన్నారు. తెలుగుదేశం హయాంలో అవుట్ ఫాల్ స్లూయిస్ ల పునర్నిర్మాణం చేయలేదని ఆరోపించే నీవు నాలుగేళ్లుగా ఎందుకు వాటిని కట్టించలేకపోయావని ఎమ్మెల్యేని సూటిగా ప్రశ్నించారు. ఒకప్పుడు కృష్ణాజిల్లాలోని అతిపెద్ద ఆక్వా హబ్ గా పేరొందిన దివి ఆక్వా రంగం నేడు తీవ్ర సంక్షోభంలో కూరుకుని పోయిందని, నాడు ఆక్వా రైతుల కోసం చంద్రబాబు నాయుడు 3.75 రూపాయలు ఉన్న యూనిట్ విద్యుత్ ధరను 2 రూపాయలకు తగ్గించి ఆంధ్రప్రదేశ్ ఆక్వా రంగాన్ని దేశంలోని ప్రథమస్థానంలో నిలిపితే, జగన్ ప్రభుత్వం నిబంధనల పేరుతో రైతులు ఆ సబ్సిడీ విద్యుత్ ని దూరం చేసిందని, నేడు దివి ప్రాంతంలో ఆక్వా రైతులు యూనిట్ కి 5.85 రూపాయలు యూనిట్ విద్యుత్ కి కట్టాల్సిన పరిస్థితి తీసుకుని వచ్చిందని అన్నారు. పట్టిసీమ ఒట్టిసీమ అంటూ ఎద్దేవా చేసిన వైసీపీకి నేడు ఆ పట్టిసీమే దిక్కు అయిందని, కానీ నాలుగేళ్లపాటు మోటర్ల నిర్వహణను పట్టించుకోక పోవడంతో అవి ఇప్పుడు పూర్తి సామర్థ్యం తో పనిచేయని పరిస్థితిని ప్రభుత్వం కల్పించిందని, ఆ పట్టిసీమ మోటర్లను ప్రభుత్వం కొనసాగిస్తే కృష్ణాడెల్టా కు కావాల్సిన మొత్తం సాగునీటిని పట్టిసీమ ద్వారానే మళ్లించుకునే అవకాశం ఉండేదని బుద్ధప్రసాద్ అన్నారు. అతివృష్టికి అనావృష్టికి ఎప్పుడూ దివిసీమ రైతాంగం గురవుతూనే ఉంటుందని, అలాంటి అనావృష్టి పరిస్థితులలో చంద్రబాబు నాయుడు ముందుచూపుతో కట్టించిన పట్టిసీమ ద్వారా గోదావరి నీటిని దివిసీమ కు రప్పించి, తక్కువ నీటితో ఎక్కువ పంటలు పండించిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వానిదే నని, నాలుగేళ్లుగా సమృద్ధిగా వర్షాలు కురవడంతో రైతులు పంటలు పండించుకున్నారు తప్ప, దీనిలో మీ ఘనత ఏముందని బుద్ధప్రసాద్ ఎద్దేవా చేశారు.

బీజేపీని గద్దె దించడమే లక్ష్యం: రాఘవులు

విశాలాంధ్ర-గుంటూరు : రాబోయే ఎన్నికల్లో బీజేపీని గద్దెదించడమే లక్ష్యంగా 26 పార్టీలు కలిసి ఇండియా కూట మిగా ఏర్పడ్డాయని సీపీఎం పొలిట్ బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు అన్నారు. బీజేపీ మళ్లీ గెలిస్తే దేశంలో ప్రజా స్వామ్యం, లౌకికవాదం, ఫెడరలిజం, సామాజిక న్యాయం పూర్తిగా మంటగలసిపోతాయని ఆందోళన వ్యక్తం చేశారు. గుంటూరు శ్రీ వేంకటేశ్వర విజ్ఞాన మందిరంలో సీపీఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాలు, ప్రస్తుత రాజకీయ పరిణా మాలపై జరిగిన సభలో రాఘవులు ప్రసంగించారు. సభకు సీపీఎం జిల్లా కార్యదర్శి పాశం రామారావు అధ్యక్షత వహించారు. రాఘవులు మాట్లాడుతూ బీజేపీ ఇప్పటికే రాజ్యాంగం మార్పుకు విస్తృతంగా ప్రయత్నిస్తుందని తెలిపారు. రాజ్యాంగంలో ఉన్న మౌలిక అంశాలను కాలరాసి మనుధర్మ శాస్త్రం ఆధారంగా మార్పులు చేయబోతున్నారని అన్నారు. చంద్రయాన్-3 విజయవంతం కాగానే నిమి షాల్లో స్పందించిన ప్రధాని మోదీ మణిపూర్ అల్లర్లపై మాత్రం స్పందించడం లేదని, లోకసభలో అవిశ్వాసం ప్రవేశపెట్టినా జోకులతో కాలయాపన చేశారన్నారు. సభలో ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు, సీపీఎం రాష్ట్ర కార్య దర్శి వర్గ సభ్యులు సీహెచ్ బాబూరావు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వై.నేతాజి, ఎస్.భావన్నారాయణ, ఈమని అప్పారావు, కె.నళీనికాంత్ పాల్గొన్నారు.

విశాలాంధ్ర ఎన్‌టీఆర్ జిల్లా

కుట్టు శిక్షణ ప్రారంభం

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్: నగర పాలక సంస్థ సర్కిల్-1లోని 39వ డివిజన్‌లోని కుమ్మరిపాలెం నాలుగ స్తంభాల సెంటర్‌లోని కమ్యూనిటీ హాల్ సమీపంలో 117వ సచివాలయం వద్ద మహిళలకు స్వయం ఉపాధి, కుట్టు మిషన్ శిక్షణ కార్యక్రమాన్ని నగర మేయర్ ఆర్ భాగ్యలక్ష్మి శుక్రవారం ప్రారంభించారు. పొదుపు సంఘాలకు సున్నా వడ్డీకి రుణాలు, ఆసరా, చేయూత వంటి పథకాల ద్వారా అక్క చెల్లెమ్మలకు అండగా ఉంటున్నది రాష్ట్ర ప్రభుత్వం మాత్రమేనన్నారు. 39వ వార్డు కార్పొరేటర్ గుడివాడ నరేంద్ర రాఘవ, నగర పాలక సంస్థ యూసీడీ పీవో శకుంతల, స్థానిక నాయకులు బొండా ఉమాతులసి, విజ్జాడ నాగమణి, కమ్యూనిటీ ఆర్గనైజర్, స్వయం సహాయక సంఘ సభ్యులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరు నేత్ర ప్రతిజ్ఞ చేయాలి

విశాలాంధ్ర-విజయవాడ లబ్బీపేట: ప్రతి ఒక్కరు నేత్ర ప్రతిజ్ఞ చేయాలని విజయవాడ ఎల్‌వీ ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ కోడె వెంకటాద్రి చౌదరి, నేత్రనిధి అధిపతి డా అరవింద్ రాయ్ తెలిపారు. నేత్రదానానికి ప్రతిజ్ఞ చేయాలని ఈ అంతరాన్ని తగ్గించడంలో సహాయపడాలని మేము ప్రజలను కోరుతున్నామన్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లితండ్రులలో అవగాహన పెంచడానికి నేత్రదాన పక్షోత్సవంలో 'అంధత్వంపై సామాజిక సందేశం, నేత్రం ప్రపంచానికి మన గవాక్షం' అంశంపై చిత్రలేఖనం, నృత్యం, స్కిట్ పోటీలను ఎల్వీపీఈఐ నిర్వహిస్తున్నామని చెప్పారు. 38వ నేత్రదాన పక్షోత్సవాన్ని పురస్కరించుకొని నేత్ర దాన ప్రాముఖ్యతపట్ల ప్రజలలో అవగాహన కలిగించడానికి, మరణం తరువాత తమ కళ్లను దానం చేసేలా ఎల్‌వీ ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ ఆగస్ట్ 25వ తేదీనుంచి సెప్టెంబర్ 8 వరకు అవగాహన సదస్సు నిర్వహిస్తుందని వివరించారు.

సీఎం జగన్‌కు ధన్యవాదాలు

విశాలాంధ్ర- విజయవాడ (వన్‌టౌన్): నూర్ బాషా దూదేకుల ముస్లిం సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యవర్గ సమా వేశం విద్యాధరపురం షాదీ ఖానాలో శుక్రవారం జరిగింది. రాష్ట్ర అధ్యక్షుడిగా షేక్ సయ్యద్ బాజీ(ఎస్ఎస్ బాజీ) మళ్లీ ఎన్నికయ్యారు. ఈయన్ని ఏలూరు జిల్లా కార్యవర్గ సభ్యులు కలిసి ఎన్నుకున్నారు. కార్యవర్గ సభ్యులుగా, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు టంగుటూరు గౌసియా, రాష్ట్ర యూత్ అధ్యక్షులు మట్టిపాటి బాష, రాష్ట్ర ఉద్యోగ అధ్యక్షుడిగా షేక్ మౌసి, రాష్ట్రం లీగల్ అడ్వైజర్‌గా ఆకుముల పెద్ద కాశయ్య, రాష్ట్ర సోషల్ మీడియా ఇన్చార్జిగా దూదేకుల హుస్సేన్, ఉమ్మడి జిల్లాల నుంచి ఒక్కొక్కరిని రాష్ట్ర కమిటీలు ఎన్నుకున్నారు. అనంతరం రాష్ట్ర కమిటీ సభ్యులు జిల్లా కమిటీ అధ్యక్షులు, అలాగే 21 జిల్లా యూత్ అధ్యక్షులు, 15 జిల్లాల సోషల్ మీడియా అధ్యక్షులను నియమించారు. రాష్ట్ర అధ్యక్షులు బాజీ మాట్లాడుతూ కుప్పం నుంచి ఇచ్ఛాపురం వరకు రాష్ట్ర స్థాయి పర్యటన ఉంటుందన్నారు. ప్రభు త్వం కూడా నామినేటెడ్ స్థాయి పదవుల్లో నూర్‌బాషాలకు సముచిత స్థానం కల్పిం చాలని ప్రభుత్వాన్ని, వైసీపీ పెద్దలను కోరారు. ఎన్నో దశాబ్దాలుగా విద్యార్థుల్లో బదిలీ సర్టిఫికెట్‌లో రాష్ట్రంలో మూడు రకాలుగా ఒకటి ఇండియన్-హిందూ-దూదేకుల 2. ఇండియన్-ముస్లిం-దూదేకుల 3. ఇండియన్-ఇస్లాం-దూదేకుల అని ఇస్తున్నారని దాని గురించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి కేవలం ఇండియన్ ఇస్లాం దూదేకులు ఇవ్వాలని ఒక జీవో మంజూరు చేయాలని కోరమన్నారు. వచ్చే ఎన్నికల్లో కనీసం రాష్ట్రంలో దూదేకుల నూర్ బాషా వర్గానికి ఎమ్మెల్యే అవకాశం కల్పించాలని కోరారు. రాష్ట్రంలో జిల్లాల నుండి నాయకులు పాల్గొన్నారు.

రెండో పీఆర్సీ అమలు చేయాలి

విశాలాంధ్ర- విజయవాడ (వన్‌టౌన్): బీఎస్ఎన్ఎల్ లో రెండో వేతన సంఘం (పీఆర్సీ) సిఫార్సులను తక్షణమే అమలు చేయాలి ఆల్ ఇండియా గ్రాడ్యుయేట్ ఇంజినీర్స్ అండ్ టెలికాం ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు జి. వీరభద్రరావు, జనరల్ సెక్రటరీ రవి షీల్ వర్మ డిమాండ్ చేశారు. రెండో పీఆర్సీ సిఫార్సులు 2017లో చేసినా నేటికీ అమలు చేయలేదని ఆందోళన వ్యక్తం చేశారు. నగరంలోని బీఎస్ఎన్ ఎల్ భవన్ లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ బీఎస్ఎన్ఎల్ తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయిన సమయంలో ప్రభుత్వం అవసరమైన ప్యాకేజీలు ఇచ్చి ఆదుకుందని తెలిపారు. అయితే ఉద్యోగులు, అధికారులకు మాత్రం తగిన న్యాయం చేయడం లేదన్నారు. దేశంలోనే అత్యంత ఎక్కువ నెట్‌వర్క్ కలిగి గ్రామీణ ప్రాంతాల్లో విస్తృత సేవలు అందిస్తున్న బీఎస్ఎన్ఎల్‌ను మరింత సమర్థవంతంగా పని చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఇందులో భాగంగా దీర్ఘకాలం పెండింగ్ లో ఉన్న అన్ని సమస్యలను పరిష్కంచాలన్నారు. ఉద్యోగులు అంకితభావంతో పని చేయడం వల్లే మారుమూల గ్రామీణ ప్రాంతాల నుంచి చంద్రయాన్-3 వరకు బీఎస్ఎన్ఎల్ సేవలు అందించిందని తెలిపారు. ఉద్యోగుల మెడికల్, వేతన సమస్యలను పరిష్కరించాలని కోరారు. నాయకులు ఆఫ్తాబ్ అహ్మద్ ఖాన్, ఫజల్ అహ్మద్, కె. సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

డోర్ టు డోర్ వెరిఫికేషన్ పరిశీలన

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్: విజయవాడ సెంట్రల్ నియోజక వర్గంలోని 32వ డివిజన్, 57వ డివిజన్లులో బీఎల్‌వోల యాప్ ద్వారా పారదర్శక ఓటర్ జాబితా తయారీకి బూత్ లెవల్ అధికారులు(బీఎల్ఓ) నిర్వహించిన సమగ్ర డోర్ టు డోర్ వెరిఫికేషన్‌ను నగర పాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ పరిశీలించారు. సెంట్రల్ నియోజకవర్గం 32వ డివిజన్‌లో లోటస్ వద్ద, రామలింగేశ్వరరావు పేటలో, 57వ డివిజన్ న్యూ రాజరాజేశ్వరిపేటలో 1, 2, 4, 5, 6, 7, 8 పోలింగ్ స్టేషన్లు పరిధిలో శుక్రవారం బీఎల్వో యాప్ ద్వారా నిర్వహించిన ఓటర్ల జాబితా పరిశీలనను పర్యవేక్షించారు. బీఎల్‌వోలు ప్రతి ఇంటికి వెళ్లి ఓటర్ల జాబితాను నిశితంగా పరిశీలించి, కొత్త ఓటర్ల నమోదులు, మార్పులు, చేర్పులు, చనిపోయిన ఓటర్ల తొలగింపుకు ఫారం-6, 6ఏ, 7, 8 అందించి దరఖాస్తులను స్వీకరించి మొబైల్ యాప్‌లో అప్ లోడ్ చేసిందీ లేనిదీ ఓటర్లను అడిగితెలుసుకున్నారు. కుటుంబంలోని వ్యక్తికి రెండు ఓట్లు ఉంటే ఆ వ్యక్తి ఓటు తొలగించేటప్పుడు బీఎల్‌వో ఓటర్లను అడిగి తొలగించారా? లేక అడక్కుండా తొలిగించారో కమిషనర్ నేరుగా ఓటర్లును అడిగి తెలుసుకున్నారు. ఓటర్ల జాబితా నుండి మరణించిన వ్యక్తుల పేర్లు తీసి వేసే సమయంలో ఫారమ్ 6, 7, 8 మార్గదర్శాలను పాటించి, ఖచ్చితమైన చట్టబద్ధ ఆధారాలతో నమోదు చేయడం, తీసి వేయడంలో బీఎల్‌వోలు ఓటర్ జాబితాను నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యాక్రమంలో నగర పాలక సంస్థ అధికారులు, సూపర్వైజర్‌లు, బీఎల్ఓలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

న్యూ గ్లామర్ సింప్లీ మేగ్నెటిక్ విడుదల

విజయవాడ-లబ్బీపేట: ద్విచక్ర వాహనం ప్రియులకు హీరో మోటార్ కంపెనీ సరికొత్త మోటార్ వెహికల్‌ను మార్కెట్లోకి విడుదల చేసింది. హీరో కంపెనీ అధీకృత డీలరైన ఆర్ యం మోటార్ విజయవాడ షోరూం ప్రాంగణంలో శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమంలో కంపెనీ ఏరియా మేనేజర్ విజయ్ కన్నన్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హీరో కంపెనీ రూపొందించిన గ్లామర్ వేరియంట్ వెహికల్ మార్కెట్లో సరికొత్త రికార్డు సృష్టిస్తోందని ఆశాభావం వ్యక్తం చేశారు. వాహన రంగంలో విప్లవాత్మకమైన మార్పులు చోటు చేసుకుంటున్నాయని తెలిపారు. దానికి అనుగుణంగా నూతన గ్లామర్ వెహికల్‌ను రూపొందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజేంద్ర ప్రసాద్, న్యూ నవ్య అసోసియేషన్ అధ్యక్షుడు ప్రసాద్, సంస్థ ప్రతినిధులు, ఉద్యోగులు, కస్టమర్లు పాల్గొన్నారు.

జుజ్జూరు మండల కేంద్ర కార్యాలయాలు శ్రీ జల్లి ఏసోబు కమ్యూనిటీ హాల్‌లో ఏర్పాటు

ఎమ్మెల్సీ అరుణ్ కుమార్

విశాలాంధ్ర-వీరులపాడు: మండల కేంద్ర తరలింపులో ఎటువంటి రాజకీయ దురుద్దేశం లేదని స్థానిక ఎమ్మెల్సీ మొండితోక అరుణ్ కుమార్ అన్నారు. వీరులపాడు నుండి జుజ్జూరు గ్రామానికి మండల కార్యాల యాలను స్థానిక జల్లి ఏసోబు కమ్యూనిటీ హాల్ నందు ఏర్పాటు చేశారు. ఉదయం 11 గంటల 04 నిమిషములకు మండల అధికారులు తహశీల్దార్ బి.ఆశయ్య, ఎంపీడీవో అరుంధతిదేవి మత పెద్దల ఆశీర్వచనాలతో ఎంపీపీ కోటేరు లక్ష్మి, జెడ్పీటీసీ సభ్యురాలు అమర్లపూడి కీర్తి సౌజన్య, షేక్ కార్పొరేషన్ డైరెక్టర్ షహనాజ్ బేగం, మండల కన్వీనర్ ఆవుల రమేష్‌లతో కలిసి తహశీల్దార్, మండల ప్రజా పరిషత్ కార్యాలయాలను ప్రారంభిం చారు. జుజ్జూరు సెంటర్‌లో ప్రజలకు ఉపయోగపడాలనే ఉద్దేశంతో ఆనాటి ఎమ్మెల్సీ, సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జల్లి విల్సన్ కృషితో, అన్ని రాజకీయ పార్టీల ప్రజా ప్రతినిధుల 50లక్షల రూపాయలకు పైగా గ్రాంట్స్ తో నిర్మించిన శ్రీ జల్లి ఏసోబు కమ్యూనిటీ హాల్‌లో మండల కేంద్రం ఏర్పాటు చేశారనే ఆనందంలో హాజరైన వారు "జోహార్ జల్లి ఏసోబు" అంటూ నినాదాలు చేయటం విశేషం.

అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఎమ్మెల్సీ అరుణ్‌కుమార్ మాట్లాడుతూ మండల ప్రజల ఆకాంక్ష మేరకే మండల తరలింపు చేపట్టడం జరిగిందని అన్నారు. 38 సంవత్సరాల క్రితం ప్రభుత్వం జారీ చేసిన గెజిట్ నోట్ ప్రకారం జుజ్జూరు గ్రామం మండలమని ఆయన అన్నారు. అంతేకాక జుజ్జూరు గ్రామానికి మండలంలోని ఇతర అన్ని గ్రామాల నుండి రాకపోకలు సాగించేందుకు వసతులు వున్నాయని, అధికారులకు కూడా పరిపాలన సౌలభ్యం ఉంటుందనే ఆలోచనతో మండల కేంద్రం తరలింపు కి అంగీకరించినట్లు ఆయన అన్నారు. సౌకర్యాలు, జనాభా ప్రాతిపదికన చూసుకున్న జుజ్జూరు అన్ని విధాలుగా మండల కేంద్రానికి అనువైన ప్రదేశం అని, ఈ విషయంలో ప్రధాన ప్రతిపక్ష పార్టీ సైతం ప్రజలు మేలుకోరి ఆలోచించాలని దయచేసి రాజకీయాలు చేయవద్దని ఆయన సూచించారు. మండల కేంద్ర ఏర్పాటు పూర్తయిందని ఈ విషయాన్ని ప్రతిపక్షాలు రాజకీయ కోణంలో చూస్తున్నాయి తప్పించి ప్రజాసంక్షేమం వారికి పట్టినట్లు లేదని ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అన్నారు. రాజకీయాలు కేవలం ఎన్నికల సందర్భంలోని మాత్రమే చేయాలని, అభివృద్ధి విషయంలో ప్రజలకు మంచి చేస్తుంటే సహకరించాల్సిన ప్రతిపక్షం గోడ మీద పిల్లి వాటాన్ని ప్రదర్శిం చటం దురదృష్టమని హితవు పలికారు. మండల కేంద్రం ఏర్పాటుకు జుజ్జూరు జడ్పీహెచ్ఎస్ పూర్వ విద్యార్థుల చారిటబుల్ ట్రస్ట్, గ్రామ నాయకులు సహాయం మరువలేనిదని, వారిని ప్రత్యేకించి అభినందించారు. ఈ కార్యక్రమంలో జుజ్జూరు గ్రామ సర్పంచ్ రమావత్ కోటి, పీఏసీఎస్ అధ్యక్షుడు పూల రాంబాబు, ఉప సర్పంచ్ పసుపులేటి సాయిబాబు, వివిధ గ్రామాల పీఏసీఎస్ అధ్యక్షులు, వివిధ గ్రామాల సర్పంచులు, ప్రభుత్వ అధికారులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్స్, మండల ప్రజలు పాల్గొన్నారు.

జుజ్జూరుపై ఎమ్మెల్సీ వరాల జల్లు

నూతనంగా ఏర్పడిన మండలానికి కావలసిన మౌలిక సదుపాయాలు అన్నింటిని అనతి కాలంలోనే ఏర్పాటు చేస్తామని ఎమ్మెల్సీ అన్నారు. జుజ్జూరు నుండి వెల్లంకి గ్రామానికి. కోటి 80 లక్షల రూపాయల నిధులతో రహదారి మంజూరు అయిందని, మండల కేంద్రంలో పాలిటెక్నిక్ కాలేజీ,20 పడకల ప్రభుత్వ ఆసుపత్రి, జూనియర్ కళాశాలలను త్వరలో ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం నుండి అనుమతులు తీసుకొస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఇదే సందర్భంలో ప్రభుత్వ కార్యాలయాల ఏర్పాటుకు కూడా కావలసిన నిధులను ప్రభుత్వం నుండి మంజూరు అయ్యేవిధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

రాష్ట్రంలో ఇంటెలిజెన్స్, పోలీసు శాఖ పూర్తి విఫలం

విశాలాంధ్ర-విజయవాడ(వన్‌టౌన్): నూజివీడు దగ్గర టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌పై రాళ్ళు విసిరిన వైసీపీ అల్లరి మూకల మీద తక్షణమే చర్యలు చేపట్టాలని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పెందుర్తి శ్రీనివాస్ శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. పాదయాత్ర ముందుగా పోలీసుల అనుమతి పొంది అదే ప్రాంతంలో జరుగుతున్నపుడు నిఘా లేకుండా బాధ్యతారాహిత్యం వల్లే ఇటువంటి ఘటనలు పునరావృతం అవుతున్నాయన్నారు. రాష్ట్రంలో ఇంటెలిజెన్స్, పోలీసు శాఖ పూర్తి విఫలమైందన్నారు. భారీ జన సందోహం మధ్య జరుగుతున్న పాదయాత్రలో ఇలాంటి ఘటనలు శ్రేయస్కరం కాదని, కార్యకర్తలు సానుభూతిపరులు తిరగబడితే రాష్ట్రంలో ఘర్షణ పరిస్థితులు ఏర్పడతాయన్నారు. ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నామని, పోలీసులు తమ వైఫల్యం కప్పిబుచ్చుకునే క్రమంలో టీడీపీ కార్యకర్తల మీద పదే పదే లాఠీ ఝుళిపించడం దుర్మార్గపు చర్య అన్నారు. తుక్కులూరు బైపాస్ జంక్షన్ వద్ద పాదయాత్రలో చొరబడి సీసాలు రాళ్లతో దాడి చేసిన పాలడుగు విజయ్, యలవర్తి చిట్టిబాబు, వెంకటేశ్వరరావు, టీడీపీ నాయకులు కొత్తపల్లి ఆశిష్, గిరిజన నేత వెంకటప్ప ఇచ్చిన పిర్యాదు మీద పోలీసుల నిర్లక్ష్య వైఖరిని ఖండిస్తున్నామన్నారు. ఇటువంటివి పునరావృత్తం కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వం, పోలీసు శాఖ మీద ఉందని, ప్రభుత్వానికి వైసీపీ గూండాలకు కొమ్ము కాస్తే పోలీసులు ప్రజాగ్రహానికి గురికాక తప్పదనేది గ్రహించాలన్నారు.

వైసీపీ కార్పొరేటర్ తీరుపై విమర్శల వెల్లువ

విశాలాంధ్ర-విజయవాడ(వన్‌టౌన్): పశ్చిమ నియోజకవర్గంలోని ఓ కార్పొరేటర్ తీరుపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఫ్యామిలీ సర్టిఫికెట్ కోసం వచ్చిన ఒక మహిళతో వివాహేతర సంబంధం పెట్టుకున్నాడని జనసేన, టీడీపీ నేతలు ఆరోపిస్తున్నారు. జగనన్న సురక్ష పథకం కింద ఫ్యామిలీ సర్టిఫికెట్ కోసం ఇప్పించాలని వచ్చిన ఓ మహిళకు కేవలం 24 గంటల్లోనే సర్టిఫికెట్ ఇప్పించారని, తద్వారా ఆమెతో చనువు పెంచుకున్నారని, ఈ విషయం తెలిసి మహిళ భర్త ఏకంగా కార్పొరేటర్ ఇంటికి వెళ్లి గొడవపడినట్లు పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతోంది. మరోవైపు కార్పొరేటర్‌పై చర్యలు తీసుకోవాలని టీడీపీ నాయకులు శుక్రవారం తహశీల్దారుకు వినతిపత్రం అందజేశారు. కాగా, తనపై వచ్చిన ఆరోపణలను ఆ కార్పొరేటర్ ఖండించారు. తన డివిజన్ లో వైసీపీకి లభిస్తున్న ఆదరణను చూసి ఓర్వలేకే జనసేన, టీడీపీ తప్పుడు ప్రచారం చేస్తున్నాయని ఆయన ఒక వీడియో విడుదల చేశారు.

నేత్ర దానం మహోన్నతం

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక): నేత్రదానం మహోన్నతమైనదని, మరణించిన వారి నేత్రాలతో అంధుల జీవితాల్లో వెలుగులు పూస్తాయని, ప్రతి ఒక్కరూ మరణాంతరం నేత్రదానానికి తమ సంకల్పాన్ని తెలియచేయాలని ఎన్టీఆర్ జిల్లా డిస్ట్రిక్ట్ బ్లైండ్‌నెస్ కంట్రోలు సొసైటీ డిస్ట్రిక్స్ ప్రోగ్రామ్ మేనేజర్ డా.పీ.శిరీష అన్నారు. నాస్తికకేంద్రంలో స్వేచ్ఛా గోరా ఐ బ్యాంక్ ఆధ్వర్యంలోని నేత్రదాన ప్రచార పక్షోత్సవాలని శుక్రవారం ఆమె ప్రారంభించి మాట్లాడుతూ డిస్ట్రిక్ట్ బ్లైండ్‌నెస్ కంట్రోలు సొసైటీ ద్వారా అంధత్వ నివారణకు పలు కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ విజయవాడ కార్యదర్శి ఆర్.రాము, స్వేచ్ఛాగోరా ఐ బ్యాంక్ మేనేజర్ డీ.రవికుమార్, వాసవ్య మహిళా మండలి కార్యదర్శి రశ్మి, డా.మారు, నియంత, హరిసుబ్రమణ్యం పాల్గొన్నారు.

రాకేష్ విద్యాసంస్థల అధినేత ఎన్.వి.రావుకు డాక్టరేట్

విశాలాంధ్ర-విజయవాడ: విజయవాడ పాతబస్తీ చెందిన రాకేష్ విద్యా సంస్థల అధినేత, రుత్విక్స్ డిగ్రీ కాలేజీ, ప్రిన్సిపాల్, కరెస్పాండంట్ నాగోతి వెంకటేశ్వర రావు (ఎన్.వి.రావు)కు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం పీహెచ్‌డీ ప్రధానం చేసిందని విశ్వ విద్యాలయ పరిశోధన సమన్వయ కర్త డాక్టర్ పి. కిరణ్మయి తెలిపారు. కామర్స్, మేనేజ్మెంట్ విభాగపు పరిశోధన పర్యవేక్షకులు ఆచార్య రామినేని శివరామ ప్రసాద్ నేతృత్వంలో "ఏ స్టడీ ఇన్ అగ్రికల్చరల్ ప్రొడక్షన్ అండ్ మార్కెటింగ్ - విత్ స్పెషల్ రిఫరెన్స్ టు ఈస్ట్ గోదావరి డిస్ట్రిక్ట్, ఏపీ " అనే అంశంపై పరిశోధన చేసిన నాగోతి వెంకటేశ్వర రావుకు విశ్వ విద్యాలయం డాక్టరేట్ ను అందించింది. సుదీర్ఘ కాలంగా విద్యా రంగంలో సేవలు అందిస్తున్న ఎన్.వి.రావు డాక్టరేట్ అందుకోవటం పట్ల పలువురు విద్యావేత్తలు అభినందనలు తెలియజేశారు.

దస్తావేజు పోయినది

విజయవాడ సిటీ గొల్లపూడి రామరాజ్యనగర్ పాతరైల్వేకట్ట డోర్ నెం :28-113 కాపురస్తులు **మజ్జిభారతి భర్త రమేష్ (సెల్ : 9298208880)** విజయవాడ విద్యాధరపురం రీసర్వేనెం : 8/1 మరియు 9/1ల్లు దాఖలా ప్రస్తుతం 9/1ఎ1ఎ, 1ఎలో చ॥గ 173.43లో సగభాగం చ॥గ 87.43 స్థలంను విద్యాధరపురం కాపురస్తులు కొండా రెడ్డియ్య గారి కుమారుడు కొండా వెంకన్నవద్ద కొనుగోలు చేసి రిజిస్ట్రార్ చేయించుకొని ఉన్నాను. అయితే మొత్తం దస్తావేజులను భవానీపురం మెయిన్‌రోడ్డులో జిరాక్స్ తీయించుకొనుటకు గత నెల అనగా ది.19-07-2023న తీసుకొని వెళుచుండగా కొండా వెంకన్న పేరుతో ఉన్న లింకు దస్తావేజు నెం : 5860/2003 ఎక్కడో పడిపోయినది. సదరు ఒరిజినల్ లింకు దస్తావేజు ఎవరికైనా దొరికిన యెడల పై చిరునామాకి తెలియజేయగలరని విజ్ఞప్తి.

PARVATHANENI BRAHMAYYA SIDDHARTHA COLLEGE OF ARTS & SCIENCE
VIJAYAWADA-10
Autonomous & Accredited - Affiliated to Krishna University
(Sponsored by: Siddhartha Academy of General & Technical Education, Vijayawada -10)

B-CATEGORY ADMISSIONS IN UNDER GRADUATE PROGRAMMES FOR THE ACADEMIC YEAR 2023-2024

Admissions into various Under Graduate Programmes of Arts, Commerce and Science under 'Category-B' for the academic year 2023-2024 have commenced. Eligible candidates seeking admission into any UG Programme under this quota may approach the College Office. The list of courses and the no. of seats available under 'Category-B' are available in the College website **https://www.pbsiddhartha.ac.in.** It is further informed that there will be no fee reimbursement to the candidates who join in this Category. Other particulars including the last date for admissions are notified in the College website. The admissions will be made in the order of merit as per the norms and schedule prescribed by APSCHE.

Vijayawada,
Dt. 25-08-2023

(Sd/-) P.LAKSHMANA RAO
SECRETARY

'ఆడదాం ఆంధ్ర' సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర-గంపలగూడెం: 'ఆడుదాం ఆంధ్ర' రాష్ట్ర ప్రభుత్వ కార్యక్రమంలో భాగంగా గంపలగూడెం మండలంలోని 21 గ్రామ సచివాలయాలలో అక్టోబర్ 2 నుండి క్రికెట్, బ్యాడ్మింటన్, వాలీబాల్, కబడ్డీ, ఖోఖో మొత్తం ఐదు క్రీడా అంశాలల్లో ఆటల పోటీలు 17 సంవత్సరాల వయసు పైబడిన పురుషులకు, స్త్రీలకు ప్రత్యేకంగా పోటీలు జరుగుతాయి. ఈ పోటీలో పాల్గొనే క్రీడాకారులు గ్రామ సచివాలయాల్లో క్రీడా అంశాల ఆధారంగా టీంలు రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిందిగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎర్రమల పిచ్చి రెడ్డి శుక్రవారం తెలిపారు. గ్రామ సచివాలయ స్థాయిలో ఎనిమిది రోజులు, మండల స్థాయిలో 12 రోజులు, నియోజకవర్గం స్థాయిలో ఆరు రోజులు, జిల్లా స్థాయిలో ఏడు రోజులు, రాష్ట్రస్థాయిలో ఐదు రోజులు మొత్తం 38 రోజులు వివిధ క్రీడల్లో పోటీలు నిర్వహిస్తున్నారు. క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో పిచ్చిరెడ్డి తెలియజేశారు.

28న వీణా వాద్య కచేరి

విశాలాంధ్ర-విజయవాడ కల్చరల్: సుబ్రహ్మణ్య మహతి సంగీత సమితి నెలవారీ కార్యక్రమాలలో భాగంగా ఈనెల 28 సోమవారం సాయంత్రం శ్రీ శివరామకృష్ణ క్షేత్రం ప్రాంగణంలోని కళావేదికపై స్టార్ హాస్పిటల్స్, శివరామకృష్ణ క్షేత్రం సౌజన్యంతో చిట్టా కార్తీక్ వీణా వాద్య కచేరి, సుప్రసిద్ధ గాత్ర సంగీత విద్వాంసులు మోదుమూడి సుధాకర్ దంపతులకు సన్మాన కార్యక్రమం జరుగుతాయని సమితి కార్యదర్శి సీవీ రావు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

అంగన్వాడీ భవనం ప్రారంభం

విశాలాంధ్ర-పెనుగంచిప్రోలు: పెనుగంచిప్రోలులో అసంపూర్తిగా ఉన్న 12 వ నెం. అంగన్‌వాడీ భవనాన్ని పెనుగంచిప్రోలు మండల పరిషత్ ఉమెన్ వెల్ఫేర్ నిధులు రూ.8 లక్షల నిధులతో పూర్తి చేసి శుక్రవారం మండల పరిషత్ అధ్యక్షుడు మార్కపూడి గాంధీ, సర్పంచ్ వేల్పుల పద్మకుమారి, ఎంపీటీసీ సభ్యులు కాకాని స్రవంతి, ఎంపీటీసీ చాట్ల సుశీల ప్రారంభించారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎస్వీ ప్రసాద్, మండల పరిషత్ ఏఈ ఏవీఎన్ఎల్ సుందర రామయ్య, ఐసీడీఎస్ సూపర్ వైజర్ కె.ఉషా, మండల సమాఖ్య అధ్యక్షురాలు కాకాని పద్మ, మైనింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ బత్తుల రామారావు, పూసల సంఘం కార్పొరేషన్ డైరెక్టర్ చేని కుమారి పాల్గొన్నారు.

తిరుపతమ్మ ఆలయానికి కంప్యూటర్

విశాలాంధ్ర-పెనుగంచిప్రోలు: పెనుగంచిప్రోలులోని శ్రీ తిరుపతమ్మ అమ్మ వారిదేవస్థానానికి పెనుగంచిప్రోలు మండలం అని గండ్లపాడు గ్రామంలోని కెనరా బ్యాంక్ సుమారు రూ.2లక్షల విలువైనటువంటి కంప్యూటర్లను ఈఓ కే రమేష్ నాయుడు, ధర్మకర్తల మండలి చైర్మన్ చెన్నకేశవరావుకు అందజేశారు. వారికి అమ్మవారి ఆశీర్వచనం, తీర్థ ప్రసాదాలు అందజేశారు. కెనరా బ్యాంక్ సిబ్బంది, అనిగండ్లపాడు దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.

న్యాయవాదుల విధుల బహిష్కరణ

విశాలాంధ్ర-నందిగామ: విజయవాడ బార్ అసోసియేషన్ సీనియర్ న్యాయవాది ఆవుల ప్రవీణ్ కుమార్‌పై దాడిని నిరసిస్తూ శుక్రవారం నందిగామ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు విధులను బహిష్కరించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు బండి మల్లికార్జున రావు మాట్లాడుతూ ఈనెల 21న కొందరు ఆగంతకులు పామర్రులో ఆవుల ప్రవీణ్ కుమార్‌పై మూకుమ్మడి దాడికి పాల్పడ్డారని ఆ దాడిలో న్యాయవాదికి బలమైన గాయంతో చేయి విరిగిందని అన్నారు. దీన్ని తీవ్రమైన దాడిగా ఖండిస్తూ నిరసన కార్యక్రమం చేపట్టినట్లు ఆయన తెలిపారు. కార్యదర్శి పి ప్రకాష్ ఉపాధ్యక్షులు బొబ్బిళ్ళ పాటి, న్యాయవాదులు కాత్ర సత్యనారాయణ, దాదా హుస్సేన్ జి శివరామకృష్ణ, పి రామచంద్ర రెడ్డి, కొనకంచి శ్రీనివాసరావు, వై ఏడుకొండలు, నూతన ప్రసాద్, స్టాలిన్, విజయ్, కోటేశ్వరరావు, కరీముల్లా, సుమన్, సైదా, మల్లేశ్వరరావు తదితరు న్యాయవాదులు పాల్గొన్నారు.

జగన్ ప్రభుత్వంలోనే అభివృద్ధి సాధ్యం

విశాలాంధ్ర-ఏ కొండూరు: రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ ప్రభుత్వం లోనే అభివృద్ధి సాధ్యమని వైసీపీ మండల అధ్యక్షుడు, జెడ్పీటీసీ భూక్య గనియ అన్నారు. శుక్రవారం చీమలపాడులో నూత నంగా అంతర్గత రహదారులలో నిర్మిస్తున్న సీసీ రోడ్లను ఆయన పర్యవేక్షించారు. సంక్షేమంతో పాటు అభివృద్ధి సాధ్యం అనే ధ్యేయంతో వైసీపీ ప్రభుత్వం పనిచేస్తోందనేదానికి గ్రామీణ ప్రాంతాల్లో సీసీ రోడ్ల నిర్మాణంతో పాటు సచివాలయాలు, ఆర్బీకే కేంద్రాలు, హెల్త్ సెంటర్లు లాంటివి నిదర్శనమన్నారు. త్వరలోనే అంతర్గత డ్రైనేజీ నిర్మాణం కూడా చేపడతామని తెలిపారు. సర్పంచ్ మోర్ల లక్ష్మీ సాంబశివరావు సచివాలయ కార్యదర్శి గోపికృష్ణ పాల్గొన్నారు.

Dhanekula Institute OF ENGINEERING AND TECHNOLOGY
AUTONOMOUS - (Approved by AICTE, Affiliated to JNTUK)
An ISO 9001 - 2015 Certified, NBA (B.Tech in EEE, MEC, ECE & CSE) Accredited
Ganguru, Vijayawada - 521 139 Ph.No. 8333924842, 8333924843
website : www.diet.ac.in, EAMCET Code: DHAN

Category - B - Non - NRI Seats (Management Quota) and unfilled NRI Quota Seats

Applications for Admission in to I Year B.Tech courses under Category-B Non NRI seats and unfilled NRI quota seats (converted to Non-NRI). Filled in application along with copies of relevant certificates should be submit in the college office on or before 06.09.2023 with registration fee as per APSCHE guidelines.

Branch	Category – B Management Quota (Non-NRI)
Civil Engineering	66,880/-
Electrical and Electronics Engineering	66,880/
Mechanical Engineering	66,880/
Electronics and Communication Engineering	66,880/
Electronics and Communication Engineering (Industry Integrated)	66,880/
Computer Science and Engineering	1,50,000/-
Information Technology	1,00,000/-
CSE (Artificial Intelligence & Machine Learning)	1,25,000/-

Date : 25-08-2023

Sd/.
CHAIRMAN